RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 274 పేజీలు - 08 బుధవారం 27 ఆగస్టు 2025

## వైష్ణోదేవి యాత్ర నిలిపివేత

### కొండచరియలు విరిగి ఐదుగురు దుర్మరణం



**తొలి అక్షరం/జమ్మూ,ఆగస్ట్26:** భారీ వర్షాలు మాతా వైష్ణోదేవి యాత్రకు ఆటంకంగా నిలిచాయి. సోమ వారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురు స్తుండటంతో వైష్ణోదేవి యాత్రను అధికారులు తాత్కా లికంగా నిలిపివే శారు. తొలుత తీవ్రమైన వర్షపాతం కారణంగా హిమకోటి మార్గాన్ని మూసివే శారని, వాతావరణ పరిస్థితిలో మార్పులేకపో వడంతో కొద్ది గంటల సేపు యాత్రను సస్పెండ్ చేయాలని శ్రీమాతా వైష్ణోదేవి ఆలయ బోర్డు నిర్ణయించిందని అధికారులు తెలిపారు. జమ్ముకశ్మీర్ రాష్ట్రంపై వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్రంగా కష్టాలు పడుతున్నారు. మంగళవారం కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడు తున్నాయి. ప్రసిద్ధ వైష్ణోదేవి ఆలయా నికి వెళ్లే మార్గంలోనూ కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా.. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందు కున్న రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గాన్ని మూసివేశారు. ఘటనస్థలిలో అధికారులు సహాయకచర్యలు చేపట్టారు. ఘటనలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులకు శ్రేయోభిలాషులకు తొలి అక్షరం యాజమాన్యం తరఫున వినాయక చవితి శుభాకాంక్షలు మీకు మీ కుటుంబాలకు ఆ వినాయ కుడు ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకుంటూ...

### గమనిక :-

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు మా కార్యాలయంకు సెలవు కావున గురువారం మా పత్రిక వెలువడదు. తిరిగి శుక్రవారం పునః ప్రారంభం

## ఎలక్ట్రిక్ వాహన రంగంలోకి

# మారుతి

- తొలి ఇవి- విటారా
- ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి
- లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్
- ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ



2లో



## గవర్నర్లకు విచక్షణాధికారం

### ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు

### ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 26:** గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మిగతా2లో...

## స్థానిక ఎన్నికలపై


# కసరత్తు

### ఓటర్ల జాబితా విడుదలకు ఇసి నోటిఫికేషన్

### 28లోపు ముసాయిదా జాబితా ప్రకటన




**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 26:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు మిగతా2లో...



## జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

### ఛార్జిషీటులో పేరును తొలగించాలన్న పిటిషన్ కొట్టివేత

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 26:** జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ ఛార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలంటూ వాన్‌పిక్ దాఖలు చేసిన మిగతా2లో...

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 26:** ఉపరితల ఆవర్తన ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం పశ్చిమ మిగతా2లో...

## నేడు ఖైరతాబాద్ వినాయకుడికి

# ప్రాణప్రతిష్ట

● మట్టితో పాటు సంప్రదాయ రంగులు ● నేడు పూజలతో అంకురార్పణ



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 26:** వినాయకచవితి అనగానే ఖైరతాబాద్ గణేషుడే గుర్తుకు వస్తాడు. ఈసారి కూడా ఖైరతాబాద్ వినాయకుడు సర్వాంగ సుందరంగా ముస్తాబ య్యాడు. భారీ గణపతిని మట్టితో చేశారు. గణేష్ విగ్రహం తయారీ పూర్తి అయింది. ఏటా హైదరాబాద్‌లో ఎటు చూసినా వినాయకచవితి సందడే కనిపించేది. వినాయక చవితి అంటేనే బోలెడంత జోష్ ఉండేది. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. గల్లీ గల్లీలోనూ ఎక్కడ చూసినా గణపయ్య పేరే వినిపించేది. హైదరాబాద్‌లో వినాయక చవితి పండగ ప్రత్యేకతే వేరు. విగ్రహం ప్రతిష్టా పన దగ్గర నుంచీ నిమజ్జనం వరకూ అంతా భక్తి భావంతో ఉప్పొంగిపోతారు. ఘనంగా జరుపుకునేందుకు ఆరాటపడతారు. తమకు తోచిన విధంగా విగ్రాహాలు మిగతా2లో...



## బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర


### - పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు

**తొలి అక్షరం/పాట్నా, ఆగస్టు 26:** బీహార్‌లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంక మిగతా2లో...

## భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు

### నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు

### సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ




2లో

## విశాఖలో రెండు యుద్ధనౌకలు జాతికి అంకితం

### - ఆపరేషన్ సిందూర్ ముగియలేదన్న రాజ్‌నాథ్

**తొలి అక్షరం/విశాఖపట్నం, ఆగస్టు 26:** ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. పాక్ ఉల్లంఘనలరకు పాల్పడితే మరోమారు బుద్ధి చెప్పడానికి సైనిక బలగాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయగిరి', 'హిమగిరి'లను విశాఖపట్నంలో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. మిగతా2లో...



## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం

- ఓట్ చోరీ అంటూ ప్రజలను అవమానిస్తున్న కాంగ్రెస్
- ఓట్ చోరీ జరిగితే బిజెపి 16 సీట్లు గెలిచేది
- మాది నిజంగానే దేవుళ్ల పార్టీ
- పిసిసి చీఫ్ వ్యాఖ్యలకు బండి సంజయ్ కౌంటర్



**తొలి అక్షరం/కరీంనగర్,ఆగస్ట్26:** కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాగ్దానాలు అమలుకాలేదని, మోసపూరిత హామీలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీకి మళ్లీ అధికారం కలేనని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ఏమయ్యాయో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పాలని బండి సవాల్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజ య్ పర్యటించిన సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న మిగతా2లో...

# గవర్నర్లకు విచక్షణాధికారం

(మొదటి పేజీ తరువాయి)

మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

# జగన్ అక్రమాస్తుల కేసులో వాన్‌పిక్‌కు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. గతంలో వాన్‌పిక్ పేరును సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. ప్రస్తుతం ఈ కేసు నాంపల్లి సీబీఐ కోర్టులో విచారణలో ఉంది. అయితే, 2022 జులైలో వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా వాన్‌పిక్ ప్రాజెక్ట్ పిటిషన్‌ను అనుమతించారని వాదించింది. సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం మరోసారి పిటిషన్‌ను విచారించాలని హైకోర్టును ఆదేశించింది. మరోసారి వాన్‌పిక్ ప్రాజెక్టుపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. పిటిషన్‌ను కొట్టివేసింది.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

(మొదటి పేజీ తరువాయి)

వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని చత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వివరించింది. తెలంగాణతో పాటు- ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురువనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, అల్లూరి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురువనున్నాయి. కాకినాడ, పోలవరం, ఏలూరులో భారీ వర్షాలు, ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# నేడు ఖైరతాబాద్ వినాయకుడికి ప్రాణప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టించేందుకు ఆసక్తి చూపిస్తారు. రెండు, మూడు వారాల క్రితం నుంచే వినాయకచవితి ఉత్సవాల కోసం ఏర్పాట్లు మొదల య్యాయి. ఈసారి కూడా గణేష్ పండుగ కోసం ఉత్సాహంగా ఏర్పాట్లు చేసుకు న్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్ గణేష్ ప్రత్యేకా కర్షణ. ప్రతి ఏడాది విశేష అలంకరణతో భక్తుల కు దర్శనమిచ్చే ఖైరతాబాద్ గణపతి ఈసారి మరింత శోభాయమానంగా తయార య్యాడు. వినాయకుడిని పూజిస్తే లోకకల్యాణం జరుగుతు oదని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని నమ్మకం. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు, సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాలు అందించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందచేశారు.

# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ.. బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నా మన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.

# విశాఖలో రెండు యుద్ధనౌకలు జాతికి అంకితం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థం ఈ నౌకల సొంతం అని తెలిపారు. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**● కాళేశ్వరం కమిషన్‌పై చర్చించే అవకాశం**





**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 26:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అంతకు ముందు రోజు అంటే 29వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే బిసి రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై మరోమారు చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశాల్లోనే సభ్యులందరికీ కమిషన్ రిపోర్ట్‌ను ప్రభుత్వం అందించనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు 5 రోజుల పాటు- నిర్వహించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే దీనిపై అధికార ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఎలక్ట్రిక్ వాహన రంగంలోకి మారుతి

**● తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం**
**● వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు ● గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోదీ**





**తొలి అక్షరం/గాంధీనగర్, ఆగస్టు 26:** భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీ సుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔెర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

# భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు

**నేటి నుంచే అమల్లోకి రానున్న ట్రంప్ ఆదేశాలు**
**సవాళ్లకు సిద్ధంగా ఉన్నామన్న ఆర్‌బిఐ**



**తొలి అక్షరం/వాషింగ్టన్, ఆగస్టు 26:** భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ సర్కార్.. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి భారత్‌పై మరో 25 శాతం టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 6న ఈ ఎగ్జిటీవ్ ఆర్డర్‌పై 14329పై సంతకం చేసిన ట్రంప్..ఈ నెల 27 నుంచి 50 శాతం టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీంతో తాజాగా 25 అదనపు సుంకాలపై అమెరికా అధికారికంగా బహిరంగ నోటీసులు జారీ చేసింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ- విడుదల చేసిన నోటీసుల్లో పేర్కొంది. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన అధిక సుంకాల్లో మొత్తం ఎగుమతిదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటే.. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాత్రం టారిఫ్‌ల ప్రభావంపై మాట్లాడారు. యుఎస్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. యుఎస్ టారిఫ్‌లు దేశీయ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తే ఆర్‌బిఐ తగిన విధాన చర్యలతో స్పందిస్తుందన్నారు. మేము బ్యాంకింగ్ రంగానికి తగినంత నగదు లభ్యతను అందించాము. ముఖ్యంగా ఎక్కువగా ప్రభావితమైన రంగాలకు మద్దతును ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము. ఆర్‌బిఐ ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే మరోవైపు ఆర్థిక వృద్ధిపై దృష్టి కోల్పోలేదని మల్హోత్ర అన్నారు.భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని మల్హోత్ర ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ వద్ద ఇప్పటికే 695 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు ఉన్నాయని.. ఇవి 11 నెలల విదేశీ వాణిజ్యానికి సరిపోతాయన్నారు. సుంకాల మొత్తం ప్రభావం తక్కువగా ఉంటు-oదని మల్హోత్ర తెలిపారు. అయితే.. రత్నాలు, ఆభరణాలు, -టె-క్స్-టైల్స్, దుస్తులు, ఎంఎస్‌ఎంఇ రంగాలపై కొంత ప్రభావం ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఉచిత వాణిజ్య ఒప్పందాలపై కూడా దృష్టి సారిస్తోందన్నారు. వృద్ధికి తమ వంతుగా ఇప్పటికే రెపోరేటు-ను 100 బేసిస్ పాయింట్లు- తగ్గించిందని గుర్తు చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అంశాలను అధిగమించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. బ్యాంక్ రుణాలను విస్తరించేందుకు అవసరమైన చర్యలను తాము పరిశీలిస్తున్నామన్నారు. పెట్టుబడుల సైకిల్‌ను సృష్టించేందుకు వీలుగా కార్పొరేట్‌లు, బ్యాంక్‌లు ఓ తాటి పైకి వచ్చి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే దేశాభివృద్ధి ముందు కెళ్తుందని మల్హోత్ర అన్నారు. ధరల స్థిరీకరణ, ఆర్థికవృద్దే లక్ష్యంగా ద్రవ్య పరపతి విధానం కొనసాగుతుం దన్నారు. స్థూలంగా భారత ఆర్థికవ్యవస్థ పునాదులు బలంగా ఉన్నాయన్నారు.

# స్థానిక ఎన్నికలపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణకు ఆదేశించింది. ఇదిలావుంటే తెలంగాణ కేబినెట్ సమావేశం ఆగస్టు 29న మధ్యాహ్నం 3:30గంటలకు జరగనుంది. సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ అధ్యక్షతన ఈ భేటీ- జరగనుంది. బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీ సమావేశాల తేదీ ఖరారు, సర్పంచ్ ఎన్నికలు,కాళేశ్వరం నివేదికపై ప్రధానంగా ఈ భేటీ-లో చర్చించనున్నారు. ముఖ్యంగా అందరు ఎదురు చూస్తోన్న పంచాయతీ ఎన్నికల నిర్వాహణపై ఈ కేబినెట్ భేటీలో క్లారిటీ రానుంది. సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించే బిల్లు, పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటంతో రిజర్వేషన్లపై ఇప్పటికే న్యాయ నిపుణుల సలహా తీసుకుంది సబ్ కమిటీ-. ఆగస్టు 28 లోపు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది . సబ్ కమిటీ- ఇచ్చే నివేదికపై కేబినెట్ లో చర్చించి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనుంది.

# కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజకీయ సన్యాసం

(మొదటి పేజీ తరువాయి)



ఆరోపణలు అర్థరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. దొంగ ఓట్లు- అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు- వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు- బ్యాంకు ముఖ్యమా? అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని బండి సంజయ్ విమర్శించారు. ప్రజలను కలవకుండా రాత్రి పూట యాత్రలు ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. టీ-పీసీసీ చీఫ్ ఒక గజినీ.. ఆయనను ఎవరైనా గుర్తు పడతారా అని ప్రశ్నించారు. మహేష్ గౌడ్ వార్డు మెంబర్‌గా కూడా గెలిచావా అని బండి సంజయ్ నిలదీశారు. తెలంగాణలో ఓటు- చోరీ జరిగితే.. కాంగ్రెస్ ఎనిమిది ఎంపీ సీట్లు కూడా తామే గెలిచే వాళ్లమని చెప్పుకొచ్చారు. ప్రజల ఓట్లతో మహేష్ గౌడ్ ఒక్కసారైనా గెలవాలని ఛాలెంజ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో మీరెలా గెలిచారని ప్రశ్నించారు. టీపీసీసీ చీఫ్ బీఆర్ఎస్ మనిషి అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆయనకు సెక్యూరిటీ- కావాలని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఓటు- చోరీ జరిగిందని ప్రజలను మహేష్ గౌడ్ అవమానిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలే ఓట్ల బిచ్చగాళ్లు అని విమర్శించారు. టోపీలు పెట్టుకుని ఓట్ల కోసం వెళ్లేది కాంగ్రెస్ నేతలే అని ఆక్షేపించారు. రోహింగ్యాలు వచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కేంద్రం నిధుల కోసమే ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరుగుతాయని బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పంచాయితీలకు ఒక్క పైసా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలపై ప్రజలు కొట్టేట్లు ఉన్నారని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. కరీంనగర్ లో ఒక్కో మైనార్టీ ఇంట్లో 200 ఓట్లున్నాయని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ లో అధికారం ఎలా వచ్చిందని బండి ప్రశ్నించారు. ఎన్నికలున్నా.. లేకున్నా హిందూ ధర్మం కోసం నిలబెడతాం అని స్పష్టం చేశారు. భైంసాలో హిందువుల ఇళ్లు తగలబెట్టినప్పుడు వాళ్లెక్కడికి వెళ్లారని నిలదీశారు. తమది దేవుళ్ల పార్టీ అని మీది బిచ్చపు బతుకు అని ఎద్దేవా చేశారు. సనాతన ధర్మం కోసం బిజెపి నిలబడుతుందని, యుపిఎ హయాంలోనే రోహింగ్యాలు దేశంలోకి వచ్చారని తెలిపారు. కరీంనగర్ లో హిందూ ఓటు- ద్వారానే గెలిచానని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# పాపన్నపేట ఆర్ఐని తక్షణం సస్పెండ్ చేయాలి

**• గిరిజన సంఘాల డిమాండ్**

**తొలి అక్షరం/పాపన్నపేట, ఆగస్టు 26:** ఫౌతి కోసం మండల కార్యాలయానికి వచ్చిన గిరిజన రైతులను అకారణంగా పోలీస్ స్టేషన్ కు పంపి రాత్రి 8 గంటల వరకు పోలీస్ స్టేషన్లో ఉంచిన పాపన్నపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను తక్షణమే సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా బంజారా సేవలాల్ సంఘ కార్యదర్శి రాజు నాయక్, మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పూల్ సింగ్ డిమాండ్ చేశారు. సొంత తల్లికి సంబంధించిన పొలాన్ని కొడుకు పేర ఫౌతి చేయడానికి 15 రోజులుగా వేధించడమే కాకుండా, ఇంత ఆలస్యం ఎందుకని ప్రశ్నించినందుకు బాధిత గిరిజన రైతులను మధ్యాహ్నం మూడు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు భోజనహారాలు లేకుండా పాపన్నపేట పోలీస్ స్టేషన్లో ఉంచిన ఆర్ ఐ నీ సస్పెన్షన్ చేయాలని వారు డిమాండ్ చేశారు, గిరిజన రైతుల నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని పని కోసం వచ్చిన రైతులను పోలీస్ స్టేషన్ కు పంపడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను వెంటనే సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఉమ్మడి జిల్లాలోని గిరిజనుల తో కలిసి మెదక్ కలెక్టరేట్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.**ఎమ్మార్పీఎస్ హెచ్చరిక** ఫౌతి కోసం వెళ్లినగిరిజన రైతులను పాపన్నపేట పోలీస్ స్టేషన్లో రాత్రి 8 వరకు ఉంచిన పాపన్నపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ తక్షణం సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అల్లారం రత్నయ్య డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా కన్వీనర్ బాలరాజు, రాష్ట్ర కార్యదర్శి సిద్దిపేట బాబురావు, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ పల్లెకిష్టయ్యలు మాట్లాడుతూ రైతులకు న్యాయపరంగా జరగాల్సిన పనులను చేయాల్సింది పోయి పోలీసు కేసులు పెట్టడమే కాకుండా, రైతును భయభ్రాంతులకు గురిచేసి తప్పయినట్లు రైతుతో ఒప్పంద పత్రం రాయించుకున్న ఆర్ ఐ ని సస్పెండ్ చేయాలని లేకుంటే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# అంగన్వాడి సెంటర్లో గ్యాస్ సిలిండర్ మాయం

**• పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**



**తొలి అక్షరం/నర్సింహులపేట ఆగస్టు 26 :** అంగన్‌వాడీ సెంటర్‌లో గ్యాస్ సిలిండర్ మాయమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. నర్సింహులపేట మండలం లోని రామన్నగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో 2, లోపిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ సిలిండర్ ఏర్పాటు చేశారు. ఈ మధ్యకాలంలో అంగన్‌వాడీలోని ఆయా వయోభారంతో విధుల నుంచి వైదొలిగారు. ఈ క్రమంలో అంగన్‌వాడీ సెంటర్లో ఉన్న సిలిండర్ ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. అయితే ఆయనే సిలిండర్ అపహరించారని పోలీస్ స్టేషన్లో అంగన్వాడి టీచర్ ఫిర్యాదు చేశారు అనంతరం అంగన్వాడీ టీచర్ ఉపేంద్ర మాట్లాడుతూ 22 23 తేదీలలో తాను సెలవు పెట్టినాని తిరిగి 24 తారీఖునఅంగన్వాడి కేంద్రం వచ్చి తలుపులు తీయడంతో అంగన్వాడి సెంటర్ లో సిలిండర్ లేకపోవడంతో అంగనవాడి సూపర్వైజర్ తెలియజేసినట్లు ఆమె తెలిపారు ఈనెల 25వ తారీఖున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు అనంతరం రామన్నగూడ గ్రామంలో అంగన్వాడి సెంటర్లో సిలిండర్ మాయమైన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు

# క్రిషిక్ క్రాంతి పుట్టినరోజు పేద విద్యార్థులకు వరం





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 26:** మంగళవారం తన పుట్టినరోజు వేడుకలను, కరీమాబాదులోని బొంబాయి రైస్ మిల్లు కాశీకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నారాయణపురం క్రిషిక్ క్రాంతి తన ఆరవ పుట్టినరోజు వేడుకలను విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. పాఠశాలలో చదువుతున్న 200 మంది పిల్లలకు వాటర్ బాటిల్స్ ను అందించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. ప్రతి ఏటా తమ కుమారుని పుట్టినరోజు వేడుకలు ఏదో ఒక విధంగా మొక్కలు నాటడం, పేదలకు దుస్తులు, ఆహారం, పంపిణీ తదితర సమాజానికి ఉపయోగపడే విధంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ అని కుమారుడి తల్లి చైతన్య క్రాంతి తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలను సమాజానికి ఉపయోగపడే విధంగా హరితహారం, పేద పిల్లలకు నోట్బుక్స్ పంపిణీ, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ,ఇలా తదితర సామాజిక అంశాల ద్వారా వేడుకలు జరుపుకోవాలని ఆమె సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ పిట్టల తారలక్ష్మీ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు క్రిషిక్ క్రాంతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పండ్ల మొక్కను నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణంలో మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నేరేడు పండ్ల మొక్కను నారడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాపాడితే అవి మనల్ని రక్షిస్తే అన్నారు. ఎదుటి మనిషిని ప్రేమించి, నిస్వార్థంగా సేవ చేయడం ఎంత గొప్ప విషయము, ప్రపంచానికి చాటి చెప్పిన కరుణామూర్తి, పేదలు, రోగులు అనాథలకు, అమ్మగా మారి తన జీవితాన్ని, వారి సేవకే అంకితం చేసిన మానవతమూర్తి, మదర్ తెరిస్సా ఆ మహనీయురాలికి ఘన నివాళులర్పించారు.

# ఫోన్ కొట్టు ఉచిత మొక్కలు పట్టు

**• కార్యక్రమానికి విశేషా స్పందన.. • అమ్మ పేరుతో మొక్కల పంపిణీ.**

**• పర్యావరణ జాతీయ అవార్డు గ్రహీత.... దైద హర్షిత్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 26:** మహబూబాబాద్ పట్టణంలోనీ ఇందిరానగర్ కాలానీకి చెందిన కొండపాకల జగన్ కు ఫోన్ కొట్టు కింది మొక్కలు పట్టు లో భాగంగా ఫోన్ చేసి మొక్కలు కావాలి అని అడిగిన వెంటనే మా ఇంటికి వచ్చిన జగన్ కు మందరం,గులాబి మొక్కలు ఇచ్చాము. హర్షిత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరు కలిసి కట్టుగా ఏదో ఒక సందర్భంలో మనకు జన్మనిచ్చిన అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు.అమ్మ మనకు జన్మనిస్తే చెట్టు గాలిని ఇచ్చి మన ఆరోగ్యాన్ని కాపాడుతుందాని తెలిపారు.ఈ కార్యక్రమంలో దైద హర్షిత,హర్షిక పాల్గొన్నారు.

# అన్నదాతలు అధైర్య పడకండి

**రాజకీయ నాయకుల ఉచ్చులో చిక్కకండి**

**రైతులకు సరిపడా యూరియా ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...**

**ఈనెల 28 కల్లా మహబూబాద్ నియోజకవర్గానికి సరిపడా యూరియా అందిస్తాం: ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్..**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 26:** తెలంగాణ రైతులకు గత 70 ఏళ్లుగా యూరియను కొరత లేకుండా అందించిన కాంగ్రెస్ పార్టీ పై గత పదిహేళ్లుగా పాలించిన బిఆర్ఎస్ పార్టీ విమర్శలు చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందనీ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్య మురళి నాయక్ ధ్వజమెత్తారు.ప్రతి రైతుకు యూరియా అందించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు.కేంద్రం మెడలు వంచి అయిన యూరియా తీసుకొస్తానని అన్నారు.బుధవారం ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, అగ్రికల్చర్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రఘునందన్ రావు ను కలిసినా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ నియోజకవర్గం లో యూరియా కొరత చాలా ఉందని రైతులు బాగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు.దీంతో దానికి స్పందించిన ప్రభుత ఉన్నత అధికారులు, ప్రభుత్వ సలహాదారుడు చర్చించి ఈ నెల 28వ తేదీ నాటికి మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రతి రైతుకు యూరియా సరిపడ అందుతుందని ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ కు హామీ ఇచ్చారు.రైతులు అధైర్య పడవద్దు రాజకీయ నాయకుల ఉచ్చులో పడకుండ ఉండాలి.ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని గుర్తు చేశారు.

# సంప్రదాయ బద్దంగా వినాయకచవితిని జరుపుకోవాలి

**మట్టి వినాయకుల పూజ అత్యంత శ్రేష్టం**

**భక్తి పాటలు, దేశభక్తి గీతాలాపన మంచి సంప్రదాయం**

**విద్యుశ్చక్తితో జాగ్రత్తగా ఉండండి**

**ఉత్సవాల ఆద్యుడు బాలగంగాధర తిలక్ ఫొటోలు పెట్టకోవాలి**

**వినాయకచవితి ఉత్సవాలు దేశ ఐక్యతను చాటాలి**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు...శంతన్ రామరాజు**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 26:** మన సంస్కృతీ సంప్రదాయాల ప్రకారం వినా యక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు పిలుపునిచ్చారు. మంగళవారం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు బాలగంగాధర తిలక్ చిత్రపఠాన్ని అందించారు.శంతన్ రామరాజు మాట్లాడుతూ హిందూమత సంప్రదయం ప్రకారం భాద్రపద మాసంలో వచ్చే తొలి పండుగ వినాయకచవితి అని అన్నాడు.విఘ్నాలు హరించే విఘ్నేశ్వరుని జన్మదినమే ఈ గణేష్ చతుర్దశి పండుగ అని పేర్కొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో చేసే నవరాత్రులు దేశ ఐక్యతను చాటాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్యోద్య కాలంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమకారులకు వేదికగా ఉత్సవాలు ప్రారంభమయ్యాయని అన్నాడు.వినాయకచవితి ఉత్సవాల ఆద్యుడు జాతీయవాది బాలగంగాధర తిలక్ చిత్రపఠాన్ని మండపాల్లో పెట్టాలన్నారు. తద్వారా ఆమహనీయుని త్యాగాన్ని స్మరించుకోవాలని కోరారు. దైవభక్తి మనిషిలోని మాలిణ్యాన్ని, దేశభక్తి సమాజం పట్ల బాధ్యతను పెంపొందిస్తాయని అన్నాడు.ఉత్సవం జరిగినన్ని రోజులూ విద్యుశ్చక్తితో జాగ్రత్తగా మసలుకోవాలన్నాడు. సాధ్యమైనంత వరకూ మట్టి వినాయకులనే పూజించి ఆవిగ్నేశ్వరుని ఆశీర్వాదాలు అందుకోవాలన్నాడు. యువత అవలక్షణాలకు లోనుకాకుండా పాశ్చాత్య సంగీతం,డాన్సులకు దూరంగా ఉండాలన్నాడు. రామాయణ,మహాభారత ప్రాశస్త్యం,భరత నాట్యం, కూచిపూడి నృత్యం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.దేశభక్తి గీతాలాపన మంచి సంప్రదాయం అని అన్నారు. పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. చరిత్రలోనే మొదటిసారి వినాయక మండపాలకు ఉచిత విద్యుత్తును అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మానుకోట ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తూడి సతీష్, గంగాదరి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# శ్రీ వివేకవర్ధిని స్కూల్లో మదర్ తెరిసా జన్మదిన వేడుకలు..



**తొలి అక్షరం/కేసముద్రం, ఆగస్టు 26 :** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో మంగళవారం మదర్ తెరిసా జన్మదినాన్ని పురస్కరించుకొని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మదర్ తెరిసా ప్రపంచానికి త్యాగం, సేవ, కరుణకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు వైద్యరంగంలో ఎంతో సేవ చేశారని పేదలు, అనాథలు, నిరాధారుల సేవలో ఆమె చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని, విద్యార్థులు మదర్ తెరిసా జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, ప్రతి ఒక్కరు సమాజానికి సేవ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు


# గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పొందిన గుండెపుడి గ్రామవాసి



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 26:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండపూడి గ్రామానికి చెందిన ఏనుగు తల రవీందర్ మొట్టమొదటిసారిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషులో 84 వ స్నాతకోత్సవం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ చేతులు మీదుగా డాక్టరేట్ అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను మహబూబాద్ జిల్లాలో పుట్టి పెరిగి ఇప్పుడు ఒక స్థాయిలోకి వచ్చాను గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు అదేవిధంగా నేను పుట్టిన ఊరికి మంచి పేరు పేరు తీసుకువస్తా అన్నారు నేను ప్రస్తుతం Z.P.H.S దౌల్తబాద్, మం.దౌల్తబాద్ సిద్దిపేట జిల్లా నందు పనిచేస్తున్నాను అన్నారు

# మచ్చ చంద్రమౌళి గౌడ్ 56వ జయంతి

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు, మాజీ జడ్పీ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామరం మండలం చీకటిమామిడి గ్రామం మంగళవారం రోజున ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మచ్చ చంద్రమౌళి గౌడ్ 56వ జయంతి సందర్భంగా చీకటిమామిడి గ్రామంలో వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్,గొంగిడి సునితి మహేందర్ రెడ్డి,కూన శ్రీశైలం గౌడ్,సుధగాని హరిశంకర్ గౌడ్,మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ కమీషనర్ల సదస్సులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమీషనర్ బోరెడ్డి ఆయోధ్య రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** రాజధాని ఢిల్లీలో జరిగిన జాతీయ ఆర్టీఐ కమీషనర్ల సదస్సులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మరియు ఇతర రాష్ట్రాల కమీషనర్లు.



## హన్మాపురం నుండి అనంతారం వెళ్ళే రోడ్డుకు మరమత్తులు చేసి ప్రజలను ప్రాణాలను కాపాడాలి

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,జిల్లా సహాయ కార్యదర్శి దయ్యాల మల్లేష్**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హనుమపురం నుండి అనంతరం వెళ్లే రోడ్డు గుంతల మాయంగా మారి ప్రమాదాలకు కారణం అవుతుందని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి,జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేష్ దయ్యాల మల్లేష్ డిమాండ్ చేశారు.డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గుంతల మయంగా మారిన రోడ్డును పరిశీలించడం జరిగింది.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామ మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం తండ్రి మాజీ సర్పంచ్ పెండెం లక్ష్మీనారాయణ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిఆర్ఎస్ నాయకులు కట్టేకోల ప్రభాకర గౌడ్ ప్రమాదవశాత్తు మరణించగా వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారితో పాటు తాజామాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, యాస ఇంద్రా రెడ్డి, కోరే బిక్షపతి, బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మహేశ్వరం మధుసూదన్, బెజ్జరబోయిన లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి జిల్లా నూతన బీసీ వెల్ఫేర్ అధికారిని కలిసిన టిఆర్ఆర్ఎస్ జిల్లా కమిటీ

**- అధికారిని సాహితిని సన్మానించిన జిల్లా అధ్యక్షులు జూపల్లి నగేష్**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని సాహితిని తన చాంబర్లో మంగళవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి భువనగిరి జిల్లా అధ్యక్షులు జూపల్లి నగేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల బాల్ రాజ్,రత్నపురం పద్మ, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి మరిపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొల్లారం జహంగీర్, జిల్లా కమిటీ సభ్యులు అంబటి అంజయ్య,గొలనుకొండ పాండు.

## చిన్న మధ్య తరహా పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ బాబుని కలిసిన ఆత్మకూరు జర్నలిస్టులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో చిన్న మధ్య తరహా పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ బాబుని ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన జర్నలిస్టులు గడ్డం నాగరాజు , గుర్రం మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు . ఈ సందర్భంగా సయ్యద్ యూసుఫ్ బాబు మాట్లాడుతూ చిన్న మధ్య తరహా దిన పత్రికల్లో పనిచేస్తున్న విలేకరులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు .



## బంజారాహిల్స్ సాగర్ సొసైటీ ఎన్‌హెచ్‌ఎఐ నేషనల్ ఆఫీస్ హైదరాబాద్‌లో వినతి


**• నెక్కొండ మండలం మాజీ ఎంపీపీ ఘటిక అజయ్ కుమార్.**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి నాగపూర్ టు విజయవాడ నేషనల్ హైవే గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు బ్రిడ్జి ఎత్తు పెంచే విషయమై హైదరాబాద్ లోని తెలంగాణ రీజనల్ ఆఫీసర్ శివ శంకర్ వారిని కలిసి అతి తక్కువ 14 ఫీట్ల ఎత్తు నిర్మాణంలో జరుగుతున్న బ్రిడ్జి రోడ్డు విషయమై ఆపుదల చేసి, సరైన ఎత్తు సుమారు 20 ఫీట్లకు పెంచే విధంగా అనుమతులు ఇవ్వవలసిందిగా సంబంధిత ఆఫీసర్ ని కలవడం జరిగింది. దానికి రీజనల్ ఆఫీసర్ శివశంకర్ స్పందించి ఇట్టి విషయమై తప్పకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి ఎత్తు పెంచే విషయంలో నిర్ణయం తీసుకుంటామని, హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో నెక్కొండ మండల మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ మాజీ స్టేట్ మార్క్ ఫైడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,మాజీ సర్పంచ్ మాదాసు రవి,మాజీ వైస్ ఎంపీపి కర్పూరపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బల్ల వెంకన్న, నాగెల్లి శ్రీనివాస్, సొల్లేటి రవికుమార్, మల్లం కొండయ్య,ఎడ్ల లక్ష్మీనారాయణ,మాదాసు సదానందం,బోల్ల భూపాల్ ,వివిధ అప్పరావుపేట, అలంకానిపేట గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## రవిచంద్ర సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల 29 సంవత్సరాలు పూర్తి




ఓం శక్తి
ఆహ్వానము
స్వస్తిశ్రీ ధాతనామ సం॥ర శ్రావణ శు॥ ౧౩ ది. 26-8-1996 సోమవారం ఉ॥ గం॥ 10-45 ని॥లకు.
శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయ కాంప్లెక్స్ మహబూబాబాద్ నందు
రవిచంద్ర దంత వైద్యశాల
ప్రారంభకులు : డా॥ K.L.V. ప్రసాద్ B.D.S.
తామందరి ఆగమనాభిలాషి.
ఇట్లు
డా॥ B. అనీల్ గుప్త B.D.S. F.C.I.P.
ముత్యాల పలువరసే రత్నాల ఆరోగ్యదీపిక !

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 26:** ప్రముఖ దంత వైద్యనిపుణులు డాక్టర్ బోనగిరి అనీల్ గుప్త మహబూబాబాద్ పట్టణంలో తన తల్లిదండ్రుల పేరిట 1996 ఆగస్టు 26 న ప్రారంభించిన రవిచంద్ర దంతవైద్యశాల అంచెలంచెలుగా అభివృద్ధి సాధిస్తూ,రవిచంద్ర సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాలగా తెలంగాణ రాష్ట్రంలోనే గొప్ప గుర్తింపును సాధించికుంది. 29సంవత్సరాలు పూర్తి చేసుకొని 30వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా మూడు దశాబ్దాల ప్రయాణంలో ఎన్నెన్నో కీర్తిప్రతిష్టలను స్వంతం చేసుకుంది.ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు బిఎన్ గుప్త మనవడు అయిన డాక్టర్ అనీల్ గుప్త వారి ఆలోచనలకు నిజమైన వారసుడిగా వైద్యం తోపాటు సామాజిక సేవారంగంలోనూ తనదైన ముద్రతో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపును,గౌరవాన్ని సాదించారు.వందలాది మంది పేదలకు ఉచితగ్రహణమొర్రి శస్త్రచికిత్సలు,వేలాదిమందికి ఉచితవైద్యం,అనేక ప్రాంతాల్లో ఉచిత దంతవైద్యశిభిరాలు, ఎన్నెన్నో అరుదైన దంతవైద్య చికిత్సలు,శస్త్రచికిత్సలు ఇలా వైద్యానికి సేవాభావాన్ని మిళితం చేస్తూ ముందుకు సాగిన డాక్టర్ అనీల్ గుప్త రాష్ట్రస్థాయి ఉత్తమవైద్యునిగా గత ప్రభుత్వంలో అప్పటి వైద్య, ఆరోగ్యశాఖమంత్రి హరీష్ రావు నుండి అవార్డును, ఘనసత్కారాన్ని అందుకున్నారు.

## రైతాంగానికి పంటలకు సరిపడా యూరియా ఎరువులు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**• సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్**




**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 26:** రైతాంగానికి యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం ఇనుగుర్తి సంయుక్త మండలాల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేసముద్రం తాసిల్దార్ కు రైతు సమస్యలపై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం,ఇనుగుర్తి సంయుక్త మండలాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి కొట్టం అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన రోజునుండి ఈరోజు వరకు పంటలకు అవసరమే యూరియా దొరకక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం మాకేం సంబంధం లేనట్టుగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోటానికే పరిమితమయ్యారు తప్ప యూరియాను అందించడంలో పరిష్కారం మార్గాన్ని చూపటంలో విఫలమయ్యారే తప్ప రైతాంగానికి చేసేది ఏమీ లేదని అన్నారు ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులు, యూరియాను అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కేసముద్రం ఇనుగుర్తి సంయుక్త మండలాల ఎస్ డి ఎల్ సి నాయకులు బట్టు నాగేశ్వరరావు, వాంకుడు హథిరాం, బొమ్మగాని వెంకన్న, నూకల లింగస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అంబటి నాగమల్లు, ఐఎఫ్టియు నాయకులు బెజ్జంకి బ్రహ్మచారి, బండి రాజు, సిహెచ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు,

## ఉన్నత చదువుల కోసం విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని సహాయం అర్థించిన ఆకుల సృజన్

**బీర్ల ఫౌండేషన్ నుంచి కోనుగోలు కోసం ఆర్థిక సహాయం అందచేత**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** ఉన్నత చదువుల కోసం ల్యాప్ టాప్ కావాలని ఆకుల సృజన్ అనే యువకుడు స్టేషన్ ఘనపూర్ చిన్న పెండ్యాల గ్రామం నుండి ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వద్దకు వెల్లి కోరగా బీర్ల అయిలయ్య ల్యాప్ టాప్ కొనుగోలు కోసం బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఆర్థిక సహాయం అందజేశారు.

## నిరుపేద ఇంజ ఎల్లమ్మ దహన సంస్కారాలకు 5,000/- రూపాయలు ఆర్థిక సాయం

**• అందజేసిన కీ.శే ఇంజ (బక్క) నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన నిరుపేద అయిన ఇంజ ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం కీర్తిశేషులు ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు ఇంజ నరేష్ 5,000/-రూపాయలు అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబ సభ్యులు ఇంజ అయిలయ్య,ఇంజ మహేష్,ఇంజ నవిన్ లకు అందజేశారు. అలాగే బీర్ల ఫౌండేషన్ నుంచి వచ్చే బియ్యాన్ని కూడా వారి కుటుంబానికి త్వరలో అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కళ్లెం పాండు,ఇంజ శ్రీరాములు, ఇంజ స్టీవెన్, చేర్యాల నాగయ్య, ఇంజ బాబు,ఇంజ దాస్, చేర్యాల లక్మయ్య,వినోద్, ఇంజ దాస్, చేర్యాల లక్ష్మయ్య, ఇంజ స్వామి, ,ఇంజ బాబూరావు, ఇంజ నరేష్, వేల్పుల జేయంత్, ఇంజ బబ్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, సుధాకర్, రఘు, ఇతర కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను సాధికారత వైపు మరలించాలి: ఎంపీడీవో క్రాంతి..




**తొలి అక్షరం/కేసముద్రం, ఆగస్టు 26:** ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి నిరక్షరాస్యుల సంఖ్యను గణనీయంగా తగ్గించి, ప్రజలను సాధికారతవైపు మరలించాలని కేసముద్రం ఎంపీడీవో క్రాంతి కోరారు. మంగళవారం కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అధ్యక్షతన కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ నందు అండర్స్టాండింగ్ లైఫ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ ఏ సొసైటీ (యుఎల్ఎల్ఏ ఎస్) శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో క్రాంతి మాట్లాడుతూ..ఉల్లాస్ కార్యక్రమాన్ని సక్రమంగా అమలుపరిచి 2027 వరకు నిరక్షరాస్యతను నిర్మూలించాలని కోరారు. **నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలి: ఎంఈఓ కాలేరు యాదగిరి..** నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అన్నారు. ఎంఈఓ కాలేరు యాదగిరి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, వయోజన విద్య ప్రాముఖ్యత అందులో ఉపాధ్యాయుల,వివోఏ ల భాగస్వామ్యం గూర్చి వివరించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో వాలంటరీ టీచర్లకు శిక్షణను సమర్థవంతంగా ఇచ్చి ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బందెల రాజు, ఏపిఎం కృష్ణమూర్తి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీసీ లు, వివోఏ లు, సీఆర్పిలు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ పాఠశాలలో విద్యార్థులచే మట్టి గణపతి విగ్రహాలు తయారీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో వినాయక చవితిని పురస్కరించుకొని విద్యార్థులచే మంగళవారం రోజున మట్టి గణపతి విగ్రహాలు తయారు చేయించడం జరిగినది. దీనిలో భాగంగా ప్రస్తుత రోజుల్లో అందరు ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ విగ్రహాలు ప్రతిష్టిస్తున్నారు. కావున ఆ విగ్రహాల వలన కలిగే నష్టాలు మరియు మట్టి గణపతి విగ్రహాల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావని కొటేషశ్వరి, టీచర్స్ యాదగిరి, సూర్య, రజిత, వైష్ణవి, విజయ,లావణ్య, నాగరాణి, మెహరాజ్, నాగలక్ష్మి, గౌతమి, మౌనిక, అశ్విని,ఉమ, స్వప్న, అఖిల, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండల ప్రజా సమస్యలపై ఆగస్టు 30న జరిగే సిపిఎం ధర్నాను జయప్రదం చేయండి

**• సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 26:** రామన్నపేట మండల వ్యాప్త ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఆగస్టు 30న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట మండల వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యల పేరుకుపోయాయని అన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందని, అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారై ప్రమాదాలకు కారణమవుతున్నాయని, ప్రధానమైన రూట్లలో బస్సు సౌకర్యం లేక విద్యార్థుల విద్యకు దూరమవుతున్నారని అన్నారు. పనుల జాతర సందర్భంగా ఉపాధిహామీ ద్వారా విడుదలైన నిధులను తక్షణం అవసరం ఉన్న ప్రధాన ప్రజా సమస్యలకు కేటాయించి పనులు పూర్తి చేయాలని, మండల వ్యాప్తంగా ఉన్న ప్రధాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోమలు, నాగటి ఉపేందర్,వేముల సైదులు,ఎండీ రషీద్,బోడిగే రజిత, తొలుపునూరి శ్రీనివాస్,అవనగంటి నగేష్‌లు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహం అందజేసి యువతలో ఐక్యత స్ఫూర్తి నింపిన టిఆర్ఎస్ పార్టీ నాయకుడు జెట్ట నాగేష్





**తొలి అక్షరం/నందిగామ, ఆగస్టు 26:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని నందిగామ మండలం మోత్కుల గూడ గ్రామంలో శివాజీ యూత్ సభ్యులకు బిఆర్ఎస్ యువ నేత జెట్ట నాగేష్ వినాయకుడి విగ్రహాన్ని అందజేయడం విశేషంగా మారింది. గ్రామ యువత ఆత్మీయతతో, ఐక్యతతో ముందుకు సాగేందుకు ఇది ఒక శుభసంకేతంగా నిలిచింది. ఈ సందర్భంగా జెట్ట నాగేష్ మాట్లాడుతూ…యువతే ఈరోజు సమాజానికి బలం. వారి ఆలోచనలు, వారి కృషి రేపటి సమాజానికి దారి చూపుతాయి. వినాయకుడు విద్య, విజయం, శుభారంభాలకు ప్రతీక. ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ యువతపై ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. శివాజీ యూత్ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ…గ్రామ యువతను ప్రోత్సహిస్తూ, ఆధ్యాత్మికతతో కూడిన వినాయకుడి విగ్రహం అందజేయడం మాకు ఆత్మవిశ్వాసాన్ని కలిగించింది. జెట్ట నాగేష్ లాంటి నాయకులు ఎల్లప్పుడూ మాకు దారి చూపుతారని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. శివాజీ యూత్ యువకులు వినాయక చవితి వేడుకలకు సిద్ధమవుతుండగా, గ్రామ ప్రజల్లో స్ఫూర్తి, ఐక్యత వాతావరణం నెలకొంది.

## 21 వార్డులో బీజేపీ యువ నాయకులు క్యామ మహేష్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమం

**భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజిద్దాం…విఘ్నాలు తొలగాలని ప్రార్థిద్దాం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 26:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని 21వ వార్డులో బీజేపీ యువ నాయకులు క్యామ మహేష్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ యువ నాయకులు క్యామ మహేష్ మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో వినాయక పూజకు విశిష్టమైన ప్రాధాన్యం ఉందని, ప్రతి శుభకార్యానికి ముందు వినాయక పూజ చేసే ఆచారం మన సాంప్రదాయ మహిమాన్వితం అని అన్నారు. ప్రతి ఇంటిలో మట్టి వినాయకుడిని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల సమాజంలో ఆధ్యాత్మికత పెంపొందుతుందని, విఘ్నాలు తొలగిపోతాయని విశ్వాసం ఉన్నందునే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపం ముందు ఆడపడుచుల బ్రతుకమ్మ ఆడటం కోసం సీసీ వేయించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






సీసీ పోసిన తరువాత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని బహదూర్ పేట కృష్ణరెడ్డి నగర్ లో యువతకు వినాయక మండపం ముందు మరియు ఆడపడుచులకు బతుకమ్మ జరుపుకోవడానికి ఇబందిగా ఉంది అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని సీసీ వేయాలని వారం రోజుల ముందు అడగానే సుమారు 150000/- తో మంగళవారం రోజున సీసీ వేయడం జరిగింది. వారికి గణపతి యూత్ మరియు కృష్ణ రెడ్డి నగర్ అడపడుచులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ధన్యవాదములు తెలిపారు. దీనికి సహకరించిన టౌన్ అధ్యక్షులు ఏజాజ్ కి బహదూర్ పేట్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధన్యవాదములు తెలిపారు.

## జాతీయ కుటుంబ యోజన పథకం ( నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం ) అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి: మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ



**తొలి అక్షరం/మిర్యాలగూడ/ ఆగస్టు 26:** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం యందు ఇంటి యజమాని జీవనోపాధిదారుడు మరణించి నప్పుడు, దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న కుటుంబాలకు ఒకేసారి నగదు సహాయం అందించబడుతుంది. తేది 01.04.2017 తరువాత 18 సంవత్సరముల వయస్సు నుండి 60 సంవత్సరంల లోపు మరణించిన వారి భార్య, మైనర్ పిల్లలు, అనాధలు, వికలాంగులు, ఒక్కరే కూతురు ఉన్నట్లయితే ఈ పథకమునకు అర్హులు. దరఖాస్తు ఫారంకు జత చేయవలసిన సర్టిఫికెట్లు:- డెత్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఎకౌంటు పాసు పుస్తకము మొదటి పేజీ, మొబైల్ నంబరు, పాస్పోర్టు సైజు ఫోటో. ఆమ్ ఆద్మీ బీమా యోజన పథకం యందు, జన శ్రీ బీమా యోజన పథకం యందు లబ్ది పొందిన వారు ఈ పథకమునకు అనర్హులు. ఈ పథకమునకు అర్హత కలిగిన వారు పైన తెలిపిన సర్టిఫికెట్లు జతపరిచి గ్రామపంచాయతీ కార్యదర్శికి, లేదా తహసిల్దారు కార్యాలయంలో సమర్పించవలెను.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- రామన్నపేట తహసిల్దార్ లాల్ బహుదూర్




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 26:** పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని రామన్నపేట తహసిల్దార్ లాల్ బహుదూర్ కోరారు. యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ లాల్ బహుదూర్ మట్టితో తయారు చేసిన 108 విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. రసాయనాలతో చేసిన వినాయకుడి ప్రతిమల వల్ల పర్యావరణం కలుషితమవుతుందని పేర్కొన్నారు. జీవవైవిధ్యానికి నష్టం చేయని మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. ప్రకృతి, పర్యావరణం కాపాడటంలో యజ్ఞ ఫౌండేషన్ వారు చేపట్టిన వినూత్న కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచి పర్యావరణం కాపాడటంలో తమవంతుగా కృషి చేస్తూ చక్కటి కార్యక్రమం చేపట్టినా వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ శైలజ, సీనియర్ సహాయకులు కె. గాలయ్య, రెవిన్యు సిబ్బంది సాయి, మాజీ ఎంపిటిసి పున్న వెంకటేష్, రేషన్ డీలర్ మండల అధ్యక్షుడు చిట్టిమల్ల కుమార్, నాయకులు ఎడ్ల రామచంద్రరెడ్డి, పాలెం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## వరద కాల్వ నిర్మించాలి..సిపిఎం ఆద్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 26:** రామన్నపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు. కార్యదర్శి మునుకుంట్ల .లెనిన్. మాట్లాడుతూ సాకలి కుంట నుండి హాస్పటల్ వరకు వరద కాలువ నిర్మించాలని. నేతాజీ క్లబ్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని. అన్ని వార్డుల్లో చేతిపంపు బోర్లను పునరుద్ధరించాలని. పద్మశాలి కాలనీ లో మంచినీటి సమస్య పరిష్కరించాలని. మోకాళ్ళ సోమయ్య ఇంటి వద్ద మోరిని నిర్మించాలని. సిసి రోడ్లు డ్రైనేజీ సమస్య పరిష్కరించి పందుల బెడద లేకుండా. ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు. భావనల పెల్లి బాలరాజు . గొరిగే సోములు తరిగొప్పుల వెంకటరెడ్డి పల్లె లింగస్వామి సల్ల చిన్న రాజు నకిరేకంటి సురేష్.యటవిష్ణు దేవయ్య. తదితరులు పాల్గొన్నారు

## వానలో నడుస్తూ, చలికి వణుకుతూ.. యూరియా బస్తా కోసం రైతుల క్యూ లైన్

- డోర్నకల్ ఎమ్మెల్యే స్పందించాలి.. రైతుల ఆందోళన




**తొలి అక్షరం/నర్సింహులపేట ఆగస్టు 26:** కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు తప్పడం లేదు. తెల్లారితే బుక్కెడంత తిని.. సద్దికట్టుకుని పొలంబాట పట్టే రైతన్న.. తిండి, నిద్ర మానుకుని సొసైటీ ఆఫీసుల వద్ద యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తున్నది. నాట్లేసి నెలదాటినా యూరియా బస్తాల కోసం ఎదురుచూస్తున్నారు. సరిపడా స్టాక్ లేదని అధికారులు చేతులెత్తేయడంతో పంటపై రంది పెట్టుకున్నరు. అదను దాటితే పొలం ఆగమైతదని ఆందోళన చెందుతున్నారు. పంటను కాపాడుకోవాలనే ఆరాటంతో.మంగళవారం నర్సింహులపేటలో తెల్లవారుజాము నుండే సంఘం కార్యాలయానికి వెళ్లి.. యూరియా కోసం బిక్కు బిక్కు మంటూ రైతులు ఎదురుచూస్తున్నారు.తుఫాన్ కారణంగా వర్షం కురుస్తుండడంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చలిలో వణుకుతూ క్యూ లైన్లో నిల్చున్నారు. ఒక దశలో రైతులు అధికారులను పిఎసిఎస్ కార్యాలయం గేటు వద్ద అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్కు పాలనలో ఇంత నిర్లక్ష్యమా. కంటిమీద కునుకు లేకుండా పోయిందని కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో కర్షకులు నిప్పులు మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి సుమారు రైతులు 1000 మంది వస్తే కనీసం ఒక యూరియా లోడ్ 330 బస్తాలు వస్తే . ఒక రైతుకు ఒక బస్తా ఇస్తే ఎలా వ్యవసాయం చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ స్పందించి మండల కేంద్రానికి యూరియా సప్లై చేయాలని మండల రైతులు కోరుతున్నారు

## యూనిక్ ఇంగ్లీష్ మీడియా స్కూల్లో డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

**టోర్నమెంట్ బ్రోచర్లును ఆవిష్కరించిన యూనిక్ స్కూల్ ప్రిన్సిపల్ నరేందర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 26:** సెప్టెంబర్ 14వ తేదీన మాస్టర్ బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించనున్న డిస్టిక్ లెవెల్ కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ నరేందర్ వారి చేతుల మీదుగా టోర్నమెంట్ బ్రోచర్ని ఆవిష్కరించారు. అనంతరం బాలరాజ్ మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఈ కుంగ్ ఫు కరాటే పోటీలలో పాల్గొని అద్భుత ప్రతిభను కనబరచాలని, పోటీలకు సిద్ధం కావాలని, ఆత్మస్థైర్యం, శారీరక పట్టుత్వం, మానసిక ప్రశాంతతకు ఈ విద్యలు నేర్చుకోవడం విద్యార్థులకు అత్యంత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు మాస్టర్ అహ్మద్ ఖాన్, కుంగ్ ఫు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా సీడీఎంఏ ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్(ఎల్బీ ) ఆదేశాల ప్రకారం మంగళవారం రోజున ఉదయం 12:00 గంటలకు ఆలేరు మున్సిపాలిటి నందు మట్టి గణపతి విగ్రహాలను ఉచిత పంపిణి కార్యక్రమం నిర్వహించగా పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మున్సిపల్ మేనేజర్ బి. జగన్ మోహన్, సానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రమౌళి గౌడ్ జయంతి సందర్భంగా విగ్రహనికీ పూలమాల వేసి నివాళులు

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామరం మండలం చీకటిమామిడి గ్రామం మాజీ సర్పంచ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మచ్చ చంద్రమౌళి గౌడ్ 56వ జయంతి సందర్భంగా చీకటిమామిడి గ్రామంలో వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రారెడ్డి మరియు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విత్తన గణపతినీ పూజిద్దాం ... పర్యావరణాన్ని కాపాడుదాం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి, డిసిపి అక్షాంశ్ యాదవ్ కి, యాదగిరిగుట్ట ఎసీపీ శ్రీనివాస్ నాయుడుకి, సిఐ భాస్కరరావుకి, మున్సిపల్ కమిషనర్ వీరస్వామికి మరియు భువనగిరి సిఐ రమేష్ లకు విత్తన గణపతినీ అందించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు ముఖ్యర్ల సతీష్ యాదవ్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గిలానీ వెంకటేష్, యాదాద్రి పట్టణ అధ్యక్షులు ఆకుల గణేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 26:** మండలంలోని దుబ్బాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులను ఎంపీడీవో తనిఖీ చేయడమైనది. ఇట్టి సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకన్న,పంచాయతీ కార్యదర్శి కవిత గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకోండి!

**తొలి అక్షరం ,ములుగు. ఆగస్టు 26:** ములుగు జిల్లాలోని నిరుద్యోగులు జిల్లా ఉపాధి కార్యాలయం చేత నిర్వహించే ఉచిత శిక్షణ ఉద్యోగ కల్పనకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి తులా రవి తెలిపారు. 100 మంది. నిరుద్యోగులకు 52 రోజులపాటు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ సమయంలో ఉచిత భోజన, వసతి కల్పిస్తారన్నారు. ఈనెల 30లోగా జిల్లా సంక్షేమ భవన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# "ఫెడరేషన్"లో నియంతృత్వ పోకడల్లేవ్..!

**● టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య ● ఫెడరేషన్ లో నిబద్ధతగా కష్టపడే వారికే గుర్తింపు ● మన ఐక్యతే వారికి సమాధానం ● ఫెడరేషన్ ఎవరికి భయపడదు ● రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ ఎఫ్ 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం ● టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభ సన్నాహక సమావేశం**







తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 26: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో ఇలాంటి నియంతృత్వ పోకడలు లేవని, జర్నలిస్టుల ఐక్యతనే సంఘం బలం బలగమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి వద్ద పావని ఫామ్ హౌజ్ లో రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫెడరేషన్ మూడవ మహాసభల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రఘు రాజశేఖర్ లు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, ఎం. సైదులు ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుండి ఫెడరేషన్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు దేవేందర్, రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టులు గణేష్, శ్రీనివాసాచారి, చంద్రశేఖర్, సురేష్, ఎండి ఖాజా పాషా (కేపీ) జిల్లా కమిటీ సభ్యులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు పలువురు నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు ఇతర జర్నలిస్టులు తమ అభిప్రాయాలను సద దృష్టికి తెచ్చారు. అనంతరం ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. వచ్చే నెల త్వరలోనే నిర్వహించనున్న టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషన్ బలోపేతం చేద్దామంటూ జర్నలిస్టులను కోరారు. జర్నలిస్ట్ హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. నియంతృత్వ ధోరణి పోకడలకు టిడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పటికీ దూరంగా ఉంటుందన్నారు. నిబద్ధతతో పనిచేసే వారికి సంఘంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని సూచించారు. జర్నలిస్టుల అభీష్టం మేరకే కమిటీల ఎన్నిక ఉంటుందని గుత్తాధిపత్యం, ఇతర రికమండేషన్లు చెల్లవని చెప్పారు. పనిచేసే వారికి పదవులు లభిస్తాయని సంఘం వారికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఇతర సంఘాలలో ఇలాంటివి చాలా అరుదని అన్నారు. ఇష్ట రాజ్యాంగ ఏకచత్రాధిపత్యంతో సొంత నిర్ణయాలు చలామణి అవుతాయని కానీ ఫెడరేషన్ మాత్రం ఒక నిజాయితీ నిబద్ధత కలిగి ఉంటుందని గుర్తు చేశారు. ఫెడరేషన్ గత కొద్ది కాలంలో పెద్ద ఎత్తున బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘాల నుండి వలసలు పెరిగాయని జర్నలిస్టులు నిబద్ధత కలిగిన ఫెడరేషన్ సంఘానికి మద్దతుగా వస్తున్నారని ఇది ఎంతో శుభ పరిణామం అని బసవ పున్నయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలు ఏ ప్రాంతంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీకి అభ్యంతరం లేదని జర్నలిస్టుల అభిప్రాయమే రాష్ట్ర కమిటీ అభిప్రాయం అని స్పష్టం చేశారు. సంఘంలోని జర్నలిస్టుల్లో ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు ఇతర సంఘాల నాయకులు కుట్ర పన్నుతున్నారని వారి బారిన పడకూడదని సూచించారు. కనివిని ఎరుగని రీతిలో ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహాసభలు జరగాలన్నదే తమఅభిమతం అని తెలిపారు. **రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషన్ తడాఖా చూపిస్తాం – ఎం. సైదులు** రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలలో తమ సంఘం తడాఖాను చూపిస్తామని రంగారెడ్డి జిల్లా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎం సైదులు ధీమా వ్యక్తం చేశారు. సన్నాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ కోసం వివిధ విభాగాల సన్నాహక కమిటీలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్యతో కలిసి ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో అనేక నియోజకవర్గాల్లో ఫెడరేషన్ ఎంతో బలపడుతుందని జిల్లాలో దాదాపు 400కు పైగా జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవడం శుభపరిణామం ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీ సూచనలు సలహాలు మద్దతు ఎంతో అండగా నిలిచిందన్నారు. మహాసభలను విజయవంతం చేయడం కోసం ప్రతి జర్నలిస్టు బాధ్యత తీసుకోవాలని సూచించారు. చిన్న పెద్ద నాయకులు కార్యకర్తలు అనే భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యతతో మహాసభలను విజయవంతం చేయాలని సైదులు సూచించారు. **జిల్లా టిడబ్ల్యూఎఫ్ సమన్వయ సన్నాహక కమిటీ** రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూఎఫ్ సమన్వయ సన్నాహక కమిటీనీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య ప్రకటించారు. ఇందులో అనేక విభాగాలకు సంబంధించిన కమిటీలను నిర్ణయించారు. ఆహ్వాన కమిటీ, ప్రచార కమిటీ, సభా ప్రాంగణ కమిటీ, భోజనాల నిర్వహణ కమిటీలతో పాటు మరికొన్ని కమిటీలను వారు ప్రకటించారు. ఇందులో ప్రధానంగా ఆహ్వాన కమిటీలో టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మన్ గా చిలీవేరు సురేష్, అధ్యక్షులుగా వి.రఘుపతి, కార్యదర్శిగా శ్రీనివాసాచారి, కోశాధికారిగా నోముల శ్రీశైలం, ఉపాధ్యక్షులు శేరిబాయి గణేష్, లక్కాకుల రమేష్ కుమార్, యాదగిరి, ఆంజనేయులు, నరసింహారెడ్డి, సిహెచ్ రాజు, సురేందర్, డి.శంకర్, సహాయ కార్యదర్శిగా ఎం. సైదులు, జోగు శ్రీనివాస్, ఎస్.చంద్రశేఖర్, మిద్దెల సత్యనారాయణ, నరేష్, జగన్, నరసింహ, రఘునందన్, ఈసీ మెంబర్లుగా వివిధ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఉన్నారు. గౌరవ అధ్యక్షులుగా బి. దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా జిల్లా మహాసభ నిర్వహణ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. సమన్వయ కమిటీ, ప్రచార కమిటీ, జర్నలిస్టుల సమీకరణ తదితర కమిటీల తోపాటు 60 మందితో వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

## మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు రికార్డుల తనిఖీ

**రాబోయే ఎన్నికల బందోబస్తు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచనలు**



తొలి అక్షరం/మిర్యాలగూడ ఆగస్టు 26: మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ను డిఎస్పి రాజశేఖర్ రాజు మంగళవారం వార్షికతనికి లో భాగంగా రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది పరేడ్, కిట్ బాక్స్, సిబ్బంది స్మాల్ సర్వీస్ బుక్, స్టేషన్ రికార్డులు కేసు ఫైళ్లను తలఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ పండుగ బందోబస్తు రాబోయే ఎన్నికల బంధం విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు ఆయన వెంట రూరల్ ఎస్సై లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



తొలి అక్షరం/మిర్యాలగూడ ఆగస్టు 26: మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణ ప్రజలకు, మహిళలకు మట్టి పంపిణీ విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశ నలుమూలల ఆది దేవుడిగా కొలుచుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో శాంతి యుతంగా నిర్వహించుకోవాలని అన్నారు. అలాగే ప్రతిఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. విగ్రహం ఎంత చిన్నగా ఉన్న వేడుక ఉత్సవం ఘనంగా ఉండాలని అన్నారు .రాబోయే రోజుల్లో అన్ని కులాలు, మతాలు, పార్టీల ప్రజలను కలుపుకొని ఒక కమిటీగా ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా మట్టి విగ్రహాల వినియోగం పెంచేందుకు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్ రాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**గణనాదుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి**
**ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి**
**భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలి**
**మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం**
**ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26: వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఐక్యతతో పాటు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలను జరుపుకోవాలని కోరతూ భువనగిరి తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి విఘ్నాలు కలుగ కుండా తెలంగాణ సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఏకదంతుడి దీవెనలతో ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు.

## అలరించిన జిల్లా స్థాయి టీఎల్ఎం మేళా

**● ఉపాధ్యాయులు రోల్ మోడల్‌గా ఉండాలి**
**● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 26: ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైందని, వారంతా విద్యార్థులకు, సమాజానికి రోల్ మోడల్‌గా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి టీచింగ్–లెర్నింగ్ మెటీరియల్ టి ఎల్ ఎం పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ పాఠశాలను సందర్శించి, జిల్లాలోని వివిధ పాటశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్–లెర్నింగ్ మెటీరియల్ టి ఎల్ ఎం పరిశీలించారు. ఈ టి ఎల్ ఎం మేళా లో 18 మండలాల నుండి తెలుగు ఇంగ్లీష్ గణితం ఈవీఎస్ లో దాదాపు 180 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ ఎగ్జిబిట్లను పరిశీలించి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకోవడానికి సహాయపడేలా ఉపాధ్యాయులు రూపొందించిన ఈ మెటీరియల్‌ను పాఠశాలలో బోధన నాణ్యతను, ఉపాధ్యాయులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను ఎలా ఉపయోగిస్తున్నారో పరిశీలించారు. జిల్లాస్థాయిలో పాల్గొన్న ఎగ్జిబిట్లలో ఉత్తమమైన 8 టిఎల్‌ఎం లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. అనంతరం పాటశాలలోని చుట్టూ పరిసరాలను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులతో ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకుని వాటిని సాధించే వరకు చదవాలన్నారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాధికారి డా.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏ ఎం ఓ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంగా వాహనం నడిపి స్కూల్ బస్సు ఢీకొట్టిన లారీ డ్రైవర్ పై కేసు నమోదు

**● మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 26:మంగళవారం, మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధి: మహబూబాబాద్ పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు బాబు జగ్జీవన్ రావ్ జంక్షన్ వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా మహబూబాబాద్ నుండి బయ్యారం వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా లారీని నడిపి స్కూల్ బస్సును వెనుకభాగంలో ఢీకొట్టినాడు, ఈ ప్రమాద సమయంలో స్కూల్ బస్సులో 35 మంది పిల్లలు ఉన్నారు, ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు, స్కూల్ బస్సు డ్రైవర్ ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.

## క్షయ రహిత సమాజానికై కృషి: జిల్లా వైద్యధికారి డా. రవి రాథోడ్



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 26: మంగళవారం జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘ వారి సహకారం తో ప్రధానమంత్రి టీబి ముక్త్ భరత్ అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ పాల్గొని విశ్రాంత ఉద్యోగులతో కలిసి క్షయ వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు అందించి క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. క్రమం తప్పని మందులతో పాటుగా పోషకాహారం తీసుకుంటే టీబి వ్యాధిని జయించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనిక, క్షయ వ్యాధి ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తోట శ్రీనివాస్,టి జి జి ఆర్ ఏ అధ్యక్షులు మైస నాగయ్య కార్యదర్శి వి సోమయ్య సభ్యులు వెంకటయ్య, జనార్ధన్, ఐ వి రమణయ్య, నారాయణ, టి అరుణ కుమారి, ఆర్ వెంకట్ రెడ్డి, రత్నమాచారి, ప్రవీణ్ కుమార్, యాదగిరి మరియు జనార్ధన్ క్షయ వ్యాధి సిబ్బంది మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు



తొలి అక్షరం/హనుమకొండ,ఆగస్టు 26: ఏఐఎస్ఈ సీటి సంస్థ సిటీ మహిళా డిగ్రీ కాలేజ్, శివాని డిగ్రీ కాలేజ్‌లతో కలిసి నైపుణ్య శిక్షణ పై ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో 250 మంది వెనుకబడిన విద్యార్థులకు బీఎఫ్ఎస్ఐ రంగంలో పరిశ్రమ ప్రమాణాల శిక్షణ అందించబడుతుంది. ఫైనాన్షియల్ అకౌంటింగ్, బ్యాంకింగ్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణతో పాటు, శిక్షణ అనంతరం ప్రత్యేక ప్లేస్‌మెంట్ సహాయం కల్పించబడుతుంది. దీంతో విద్యార్థులకు ఫైనాన్షియల్ ఆపరేషన్స్, కస్టమర్ సర్వీస్ (వాయిస్, నాన్–వాయిస్) రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. ఏఐఎస్ఈసీటి గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో డిజిటల్ లిటరసీ, నైపుణ్యాభివృద్ధి, విద్య, ఉపాధి సృష్టి రంగాలలో పనిచేస్తూ ఇప్పటివరకు 6 లక్షల మందికి పైగా యువత జీవితాలను మార్చింది. సమర్థవంతమైన వ్యవస్థలతో, కార్పొరేట్ భాగస్వామ్యాల ద్వారా తుదిమైలు వరకు నైపుణ్యాలను చేరవేస్తూ, గ్రామీణ స్థాయిలో ఉన్న స్కిల్ గ్యాప్‌ను తగ్గిస్తోంది. ఈ సందర్భంగా జెన్పాక్ట్ సీనియర్ మేనేజర్ గౌరి మహేంద్ర, ఆమె బృందం, ఏఐఎస్ఈసీటి జోనల్ కోఆర్డినేటర్ విపుల్ శర్మ, శివాని డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ వి. సురేష్, అలాగే సిటీ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్. కె. అమర జ్యోతి పాల్గొన్నారు.

# రైతులు గోస వెళ్లబుచ్చుతుంటే డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ఎక్కడ..?

**మాజీ మంత్రి రెడ్యానాయక్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**

**వర్షాన్ని సైతం లెక్కచేయకుండా యూరియా రైతుల కోసం బిఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా**

**గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ అన్నట్లు ఉంది ప్రస్తుత బిజెపి కాంగ్రెస్ వైఖరి**

**వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారిపై యూరియా కోసం రైతుల భారీ ధర్నా**

**రైతుల ఆందోళనకి మద్దతు పలికిన మాజీ మంత్రి రెడ్యానాయక్**

**యూరియా విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రామాలు ఆడుతున్నాయి**

**యూరియా అంధక రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా తయారు అయింది**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు**

**కాంగ్రెస్ పనితీరు ఇలాగే కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదురుదెబ్బ కాయం**





**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 26:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారిపై యూరియా కోసం రైతులు బారి ధర్నాను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైరైతుల ఆందోళనకు మద్దతు పలికిన మాజీ మంత్రి రెడ్యా నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై మండిపడ్డారు రాష్ట్ర0లో 420హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడం లో పూర్తిగా విఫలం అయింది అన్నారు యూరియా అందక రాష్ట్ర0లో రైతుల పరిస్తితి దారుణంగా తయారయ్యిందనీ అన్నారుసిగ్గులేని కొంతమంది కాంగ్రెస్ నాయకులు వాళ్లు రైతులు కాదు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంటూ కామెంట్స్ చేస్తున్నారు అలాంటివారు దమ్ముంటే రోడ్డుమీదికి వచ్చి చూడండి రైతులు తన్ని తరిమేస్తారు అంటూ మండిపడ్డారువ్యవసాయం పట్ల కనీసం అవగాహన లేని ముఖ్యమంత్రి ఇంత జరుగుతున్న పట్టించుకునే పాపాన పోలేదు అంటు దుయ్యబట్టారు ఓటేసి గెలిపించిన ప్రజా ప్రతినిధులను గ్రామాల్లో గల్లా పట్టుకుని నిలదీస్తే తప్ప రైతుల స్తితి మారే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారుస్థానిక ఎమ్మెల్యే ను అత్యధిక మెజారిటీ ఇచ్చి ప్రజలు గెలిపిస్తే ఎంఎల్ఏ పూర్తిగా పట్టణానికి పరిమితమై చుట్టపు చూపుగా వచ్చి పోతున్నాడు అన్నారు ప్రజలు, రైతులు కష్టాల్లో ఉంటే పట్టించుకోని ఎమ్మెల్యే ఉంటే ఎందుకు లేకుంటే ఎందుకు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు స్థానిక ఎమ్మెల్యే వారంలో ఉదయం 8గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉండి హైదరాబాద్ లో పబ్బం గడుపుతున్నాడనీ వాపోయారుముఖ్యమంత్రి ప్రతి ఎంఎల్ ఏ కు నియోజక వర్గ అభివృద్ధి కోసం 5కోట్ల రూపాయలు నిధులు ఇస్తుంటే వాటిని 10శాతం కమిషన్ లు తీసుకొని పండుగ చేసుకుంటున్నారని ఎద్దేవా చేశాడు. రాష్ట్ర0లో అన్ని సొసైటీలకు సరిపడా యూరియాను సరఫరా చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని డిమాండ్ చేశారూ ఈ కార్యక్రమంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ గుడిపూడి నవీన్ రవిచంద్ర మహేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్నగుగులోతు రాంబాబు తేజావత్ రవీందర్ బాల్ని మాణిక్యం గాదె అశోక్ రెడ్డి నామ సైదులు వల్లూరి చెన్నారెడ్డి రాంసింగ్ బంటు ఉపేందర్ దుండి మురళి తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు

# ఉనికి చాటుకోవడం కోసమే పెద్ది ఆరాటం.



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ శాశ్వత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యూరియా పై చేసిన ధర్నా తన ఉనికిని కాపాడుకోవడానికి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆరోపించారు. నెక్కొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిలబడి ఒక రైతు చనిపోతే అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సినిమా టాకీస్ లో క్యూ లైన్ లో నిలబడి చనిపోతే సినిమా వాళ్లు బాధ్యులు అవుతారా! అని రైతులను హేళన చేసి మాట్లాడిన బిఆర్ఎస్ మంత్రి అట్టి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మర్చిపోయిన రైతులు మాత్రం మర్చిపోలేదన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నర్సంపేట నియోజకవర్గంలో తన ఉనికిని కోల్పోతున్నమని గ్రహించి ధర్నాలు చేస్తుందన్నారు. రైతుల గురించి మాట్లాడడం తన ఉనికిని కాపాడుకోవడానికి అని రైతులు అందరికీ తెలిసిన విషయమే అన్నారు. యూరియా కొరత దేశమంతటా బిజెపి మరియు ఇతర రాష్ట్రాల్లో కూడా కొరత ఉన్న విషయం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి తెలవకపోవడం సిగ్గుచేటు అన్నారు. యూరియా కేంద్ర ప్రభుత్వమే అన్ని రాష్ట్రాలకు అందించాలన్నారు. అది కూడా తెలియకపోవడం విచారకరమన్నారు . అభివృద్ధిపై ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి వారి మీద ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎందుకంటే మీకు వచ్చిన సిడిఎఫ్ నిధులను కూడా ఖర్చు చేయని దద్దమ్మ సుదర్శన్ రెడ్డి, చంద్రుగొండ నుండి బంజరు పెల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించి పూర్తి చేసింది కనిపించడం లేదా అన్నారు. పత్తిపాక నుండి సాయిడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయించారన్నారు. గత పది సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వని మీరు ఈరోజు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు కడుతుంటే జీర్ణించుకోలేక డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించడం సిగ్గుచేటు అన్నారు. పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం ది అని అన్నారు. మీరు ఇలానే మాట్లాడితే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మిమ్మల్ని ప్రజలే ఉరికిస్తారని తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయి కృష్ణ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను ప్రకాష్, మండల కార్యదర్శి కత్ర చెన్నారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెర బోయిన రమేష్,నెక్కొండ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, లైసెట్టి వినయ్, నెక్కొండ తండా కాంగ్రెస్ నాయకులు భానోత్ శ్రీకాంత్ చాగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో వికలాంగులు చేయూత పెన్షన్ దారుల మహాసభ

**రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాలి**

**గ్రామ గ్రామాన వేలాదిగా తరలి రండి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్ 4 వేలకు పెంచాలనే డిమాండ్ తో చేయూత పెన్షన్ దారులతో గ్రామ సభ సీనియర్ నాయకులు గ్రామ ఇంచార్జీ బీభీనగర్ లక్ష్మణ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ " ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు. 2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి , వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు. ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలని లేకుంటే సెప్టెంబర్ 9 న హైదరాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్స్ లో లక్షలాది మందితో చేయూత పెన్షన్ దారుల గర్జన మహాసభను నిర్వహిస్తున్నాం అని జిల్లా, నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మదిగ,ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ,మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి,మండల ఇంచార్జీ బూడిద జానీ మాదిగ,సుంచు దేవయ్య మాదిగ, ఎం జే ఎఫ్ నాయకులు సుంచు బాలయ్య మాదిగ,వి హెచ్పీఎస్ నాయకులు ఎండీ ఖలీల్, వృద్ధుల వితంతువుల, బీడీ కార్మిక గీత నేత కార్మిక చేయూత పెన్షన్ దారులు కొండం కృష్ణా రెడ్డి,నమిలే నర్సయ్య,సుంచు మల్లమ్మ, గార్లపాటి లత, పారెల్లి కవిత, ఇప్ప ఊర్మిళ ,బీబీనగర్ ప్రమీల, దడిగే సుప్రియ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన దండోరా జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలి

**● రానున్న రెండు రోజులపాటు వర్షసూచనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ● పెండింగ్ కేసుల పరిష్కారం పట్ల పోలీస్‌అధికారులు మరింత చొరువ చూపాలి. ● పోలీస్ అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ.... సుధీర్ రాంనాథ్ కేకాన్..**







**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 26:** బుధవారం నుండి ప్రారంభం అయ్యే గణేష్ ఉత్సవాలను జిల్లా లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా గత నెలలో జిల్లా లో పోలీస్ స్టేషన్ ల వారీగా నమోదు అయిన కేసుల వివరాలు, ఆయా కేసులలో అధికారులు చెందించిన పురోగతి నీ పరిశీలించారు. నేర సమీక్షాలో భాగంగా రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని,ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. గంజాయి రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా,పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో డి. ఎస్పీ లు తిరుపతి రావు, క్రిష్ణ కిషోర్ , శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డి సి ఆర్ బి సీఐ, ఇతర సీఐ లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీ అర్బీ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డ్ 2025 కోసం ఎంఈఓల ద్వారా ప్రతిపాదనలు ఆహ్వానం

**జిల్లా విద్యాశాఖాధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 26:** మహబూబాబాద్ జిల్లా నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక నిమిత్తం ఆసక్తి గల ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆదర్శ, కె.జి.బి.వి మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల ప్రతిపాదనలు మండల విద్యాశాఖాధికారి ద్వారా కోరబడుచున్నవని మరియు అట్టి ప్రతిపాదనలు తగిన డాకుమెంట్స్ తోతేది:29.08.2025 సాయంత్రం 4.00 ల లోపు (02) ప్రతులు సమర్పించవలెనని మండల విద్యాశాఖాధికారిప్రతిపాదనలతో పాటు వారిపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు పెండింగ్ లో లేవని, ఎలాంటి పెండింగ్ కోర్ట్ కేసులు లేవని ధృవీకరించి జిల్లా విద్యాశాఖా కార్యాలయంలో సమర్పించగలరని జిల్లా విద్యాశాఖాధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# డాక్టర్ నారాయణ సుబ్బారావు హార్డికర్ 50వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**- అర్పించిన అఖిల భారత సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 26:** అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ నారాయణ సుబ్బారావు హార్దికర్ 50వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి బోనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో సేవాదళ్ కార్యాలయంలో ఖిల్లా నగర్లో సాయంత్రం 6గంటలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, నాయకత్వంలో రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ డాక్టర్ నారాయణ సుబ్బారావు చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించినారు. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్ మరియు పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట సమయంలో మాజీ ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ వ్యవస్థాపకులు ఎన్ఎస్ హార్డికర్ కలిసి హిందుస్తానీ సేవాదళ్ అనే ఒక సంస్థని ఏర్పాటు చేయడం జరిగిందని, తర్వాత ఆ సంస్థని 1923లో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ గా మార్పు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ పట్టణ అధ్యక్షులు డాకూర్ ప్రకాష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ధర్మకర్త ప్రేమ్ కుమార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సోమ రవీందర్ రెడ్డి, కార్యదర్శులు వి నర్సింహా యాదవ్ ,నల్లమాస రవి, వ్యాపారవేత నరసింహ,సేవాదళ్ సభ్యులు పాల్గొనీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/గంగాధర ఆగస్టు 26 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కరీంనగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జనహితయాత్రతో చొప్పదండి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా యాత్ర విజయవంతం కావడానికి పకడ్బందీగా ప్లాన్ చేశారని ఎమ్మెల్యే ని కొని ఆడారు. జనహిత యాత్ర విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, గణపతిని అందజేసి అభినందించారు.

# జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్




అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నామ్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.

# వెంకటేశ్‌తో వివి వినాయక్ మరో సినిమా?





టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపు తున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో కాంబినేషన్ కుదిరితే, వినాయక్ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# మిరాయ్ సినిమా మరో వారం వాయిదా




హనుమాన్ సినిమాతో ఫ్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.

# యధావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి




క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పు లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.



# పరమ్ సుందరి... విమర్శలకు జాన్వీ చెక్

సిద్ధార్థ్ మల్హోత్రా-జాన్వీ కపూర్ జంటగా తుషార్ జలోటా దర్శకత్వంలో 'పరమ్ సుందరి' చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అవుతోంది. మరికొన్ని గంటల్లోనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ మలయాళీ యవతి పాత్రలో మెప్పించబోతుంది. దీక్షా పట్టా సుందరై దామోదరం పిళ్లై పాత్రలో జాన్వీ కనిపించనుంది. అయితే జాన్వీ కపూర్ ఇలా మలయాళ యువతి పాత్రలో నటించడంపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఓ హిందీ నటి మాప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో నటించడం ఏంటని మాలీవుడ్ నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. శ్రీదేవి కుమార్తె కావడంతోనేనా: దీనిలో భాగంగా కొంతమంది మాలీవుడ్ నటీమణులు జాన్వీని విమర్శించారు. ఆ పాత్రలో నటించే అవకాశం తుషార్ తమకు ఇవ్వకుండా హిందీ యువతికి ఇవ్వడం ఏంటని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. జాన్వీకంటే గొప్పగా తాము నటించగలమని..ఆ పాత్ర తమతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేసారు. జాన్వీ లాంటి పెద్ద కుటుంబం నుంచి వచ్చిన నటీమణులు వల్ల తమ లాంటి వారికి అవకాశం రావడం లేదని ఆవేదన చెందారు. మొత్తంగా ఈ సినారే లో జాన్వీ ఎక్కువగా హైలైట్ అయింది. తాజాగా ఈ విమర్శలకు జాన్వీ తెలివిగా ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేసింది. పరమ్ సుందరి తాను కేవలం కేరళ యువతి పాత్రలో మాత్రమే కాకుండా తమిళ యువతిగాను కనిపిస్తానంది. తన మూలాలు కేరళలో లేవని...తనది కానీ, తన తల్లి శ్రీదేవి గాను మలయాళీలు కాదంది. కానీ అక్కడ సంస్కృతి, సంప్రదాయాలు తానుప్పుడూ గౌరవిస్తానని...అక్కడ వాతావరణం....క్రమశిక్షణ ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. ఆ ప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో తాను నటించడం ఓ అదృష్టంగా పెర్కొంది. పరమ్ సుందరికి ఫ్రీ పబ్లిసిటీ: 'ఓనం' పండుగ ప్రత్యేకత గురించి చెప్పుకొచ్చింది. అవకాశం వస్తే అక్కడ పరిశ్రమలోనూ సినిమాలు చేస్తానంది. దీంతో జాన్వీపై వ్యక్తమవుతోన్న విమర్శలకు తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పడే అవకాశం ఉంది. అయినా ఏ సినిమాలోనైనా హీరోయిన్ గా ఎవర్ని తీసుకోవాలన్నది? ఆ సినిమా డైరెక్టర్ మీద ఆధార పడుతుంది. ఏ ప్రాంతం నటి పాత్రలోనైనా నటీమణులు నటించే స్వేచ్ఛ ఉంది. కానీ ఇక్కడ జాన్వీ శ్రీదేవి కుమార్తె కావడంతో? ఆమెనే టార్గెట్ గా విమర్శలు చేసినట్లు హైలైట్ అవుతుంది. ఏది ఏమైనా ఈ నెగివిటీ వల్ల పరమ్ సుందరి కి మంచి పబ్లిసిటీ దక్కింది.

# గాయని కెన్నీషాతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న జయం రవి..

## 'దేవుడిని మోసం చేయలేరు' అంటూ భార్య పోస్ట్!



కోలీవుడ్ నటుడు జయం రవి, ఆయన భార్య ఆర్తి మధ్య జరుగుతున్న విడాకుల వివాదం మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ఇటీవల జయం రవి తన స్నేహితురాలు, గాయని కెన్నీషాతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ విషయంపై ఆయన భార్య ఆర్తి సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. ఆమె పెట్టిన పోస్ట్ ఇప్పుడు కోలీవుడ్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.విడాకుల కేసు కోర్టులో నడుస్తుండగానే జయం రవి, కెన్నీషా కలిసి బహిరంగంగా కనిపించడం ఇది మొదటిసారి కాదు. గతంలో పలు ఈవెంట్లు, వివాహ వేడుకలకు జంటగా హాజరయ్యారు. అయితే ఈసారి ఏకంగా తిరుమల పుణ్యక్షేత్రానికి వెళ్లడంతో వారిద్దరి ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ పరిణామంపై స్పందించిన ఆర్తి, తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. "ఇతరులను మోసం చేయొచ్చు. నిన్ను నువ్వు మోసం చేసుకోవచ్చు. కానీ దేవుడిని మాత్రం మోసం చేయలేవు" అంటూ ఆమె రాసుకొచ్చారు. భర్త తీరును ఉద్దేశించే ఆర్తి ఈ వ్యాఖ్యలు చేశారని నెటిజన్లు భావిస్తున్నారు.గత కొద్ది కాలంగా జయం రవి, కెన్నీషా ప్రేమలో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో భార్య ఆర్తితో ఆయనకు విభేదాలు తలెత్తాయి. ప్రస్తుతం వీరి విడాకుల కేసు విచారణలో ఉంది. తనకు భరణంగా రూ.50 లక్షలు ఇప్పించాలని ఆర్తి కోర్టును కోరారు. తన భర్తతో వివాదాలకు కెన్నీషానే కారణమని ఆమె గతంలో ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వారిద్దరూ కలిసి పుణ్యక్షేత్రంలో కనిపించడం, దానిపై ఆర్తి ఇలా స్పందించడం గమనార్హం.